కరీంనగర్‌లోని పద్మనాయక కల్యాణ మండపంలో నిర్వహించిన ఉగాది వేడుకలకు హాజరైన వెలమ సంఘం సభ్యులు, తదితరులు

బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను ఆశీర్వదించి ఫలాలు అందజేస్తున్న చిన జీయర్ స్వామి, పక్కన చల్మెడ లక్ష్మీనరసింహరావు

శంకరపట్నం: కేశవపట్నంలోని హనుమాన్ ఆలయంలో పంచాంగ శ్రవణం చేస్తున్న అర్చకుడు వెంకటేశ్వరాచార్యులు

ఘనంగా ఉగాది వేడుకలు

- క్రోది నామ సంవత్సరానికి స్వాగతం
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణం

కమాన్‌చౌరస్తా/విద్యానగర్/తిమ్మాపూర్/సైదాపూర్/శంకరపట్నం/హుజూరాబాద్‌టౌన్/హుజూరాబాద్ రూరల్/చొప్పదండి/కరీంనగర్‌రూరల్, ఏప్రిల్ 9: జిల్లా వ్యాప్తంగా మంగళవారం ప్రజలు ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఆలయాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, సహస్రనామార్చన, హోమం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. ఆలయాల్లో వేద పండితులు పంచాంగం పఠించి, రాశి ఫలాలు వివరించారు. కాగా, నగరంలోని పద్మనాయక కల్యాణ మండపంలో పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. త్రిదండి చిన జీయర్ స్వామి హాజరై మంగళ శాసనములు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహరావు, మేయర్ వై సునీల్‌రావు, సంఘం జిల్లా బాధ్యులు పాల్గొన్నారు. అలాగే, నగర శివారులోని గాంధీనగర్ ఎల్లాపి సంఘంలో రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. అలాగే, జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డు వేంకటేశ్వర స్వామి ఆలయంలో గోవిందవరం కళ్యాన్ శర్మ పంచాంగ శ్రవణం చేయగా, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఆయన వెంట నాయకుడు అంజన్ కుమార్, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఆలయ ఈవో ఉడుతల వెంకన్న తదితరులున్నారు. నగరంలో పలువురు కూలీలకు మేము సైతం యువసేన ఫౌండేషన్ సభ్యులు చకిలం స్వప్న-శ్రీనివాస్, రూప, అనురూప్ దుస్తుల పంపిణీతో పాటు అన్నదానం చేశారు. కేశవపట్నం హనుమాన్ ఆలయంలో అర్చకుడు చక్రపాణి వెంకటాచార్యులు, కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి ఆలయంలో శేషం మురళీధరాచార్యులు పంచాంగ శ్రవణం చేశారు. హుజూరాబాద్ పట్టణంతో పాటు మండలంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణం చేశారు. సైదాపూర్ మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, కొత్త తిరుపతిరెడ్డి, పోలు రమేశ్, మామిడి అనిల్ పాల్గొన్నారు. చొప్పదండి, రామడుగు మండలాల్లోని ఆలయాల్లో అర్చకులు పంచాంగ శ్రవణం చేశారు. రామడుగు మండలం వెలిచాల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర రావు ప్రత్యేక పూజలు చేశారు.

కరీంనగర్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో పంచాగం వింటున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఆలయ వ్యవస్థాపక ధర్మ కర్తలు, తదితరులు

తిమ్మాపూర్: క్యాంపు కార్యాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

చొప్పదండి: ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు వెంకటేశ్వరరావు

కరీంనగర్‌రూరల్: పంచాంగ శ్రవణం చేస్తున్న అర్చకుడు మహేశ్వర శర్మ

ఆమె నిర్ణేత

- జిల్లాలో మహిళా ఓటర్ల హవా
- అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో వారిదే ఆధిపత్యం
- గెలుపోటములను నిర్ణయించేది వారే

కలెక్టరేట్, ఏప్రిల్ 9: జిల్లా నుంచి చట్టసభల్లోకి వెళ్లేందుకు తహతహలాడుతున్న అభ్యర్థుల భవిష్యత్‌ను నిర్ణయించేది మహిళలే. వారి అభీష్టం మేరకే అభ్యర్థుల గెలుపోటములు ఆధారపడనున్నాయి. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పురుషుల కన్నా మహిళల సంఖ్య ఎక్కువగా ఉండడంతో, ఇకపై చట్టసభలకు వెళ్లే వారిని మహిళలే ఎంపిక చేయనున్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటరు సవరణ జాబితాను ఇటీవల విడుదల చేసింది. జిల్లాలో మొత్తం 10,71,792 మంది ఓటర్లుండగా, వీరిలో 5,45,781 మంది మహిళలు, 5,25,954 మంది పురుషులు ఉన్నారు. 587 మంది సర్వీస్ ఓటర్లు, 126 మంది ఎన్ఆర్ఐలు, 57 మంది లింగమార్పిడి ఓటర్లున్నట్లు ఆ జాబితా ద్వారా స్పష్టమవుతున్నది. జిల్లాలో 85 ఏళ్లు పైబడిన ఓటర్లు 8,841 మంది ఉండగా, వీరిలో కూడా మహిళలే అధికంగా ఉన్నారు. 5,281 మంది మహిళా ఓటర్లుండగా, 3,506 మంది పురుషులున్నారు. తాజాగా విడుదల చేసిన జాబితాలో 19,827 మంది మహిళలు అధికంగా ఉండగా, ఈనెల 15వ తేదీ వరకు ఓటరుగా నమోదయ్యే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. దీంతో, మరింత మంది మహిళా ఓటర్లు పెరిగే అవకాశాలున్నట్లు జిల్లా ఎన్నికల అధికారులు పేర్కొంటున్నారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో 10,59,215 మంది ఓటర్లుండగా, గత నెల 8న ఓటరు సవరణ తుది జాబితా విడుదల చేసే నాటికి జిల్లాలో 12,577 మంది కొత్తగా ఓటర్లు పెరిగినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

చలి వేంద్రాలు ప్రారంభం

తెలంగాణచౌక్, ఏప్రిల్ 9: నగరంలోని బస్టాండ్ ప్రాంగణంలో పుట్టపర్తి సత్యసాయిబాబా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని మంగళవారం ఆర్టీసీ ఏటీఎం రజినీకృష్ణ, పుట్టపర్తి సత్యసాయిబాబా సేవా సంస్థల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పాల్తెపు లింగమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేసవిలో ప్రయాణికుల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సేవా సంస్థల జిల్లా కన్వీనర్ శ్రీధర్ పాల్గొన్నారు.

ఇల్లందకుంట, ఏప్రిల్ 9: మండల కేంద్రంలో రఘువరణ్-శ్రీనందిత దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఇక్కడ పెద్ది కుమార్, ప్రశాంత్, సంపత్, సాయికుమార్, రమేశ్, శంకర్, మొగిళి, తదితరులున్నారు.

ప్రయాణికుడికి తాగునీరు అందిస్తున్న పుట్టపర్తి సత్యసాయి బాబా సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు పాల్తెపు లింగమూర్తి

శంకరపట్నం, ఏప్రిల్ 9: కన్నాపూర్ గ్రామంలో కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ సర్పంచ్ కాటం వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ సభ్యులకు మాజీ సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

అభిమానులకు హెల్త్‌కార్డులు అందజేస్తున్న అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అంజియాదవ్

అల్లు అర్జున్ అభిమాని ఔదార్యం

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 9: అల్లు అర్జున్ పుట్టిన రోజును పురస్కరించుకొని జిల్లా కేంద్రానికి చెందిన అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తమ్మనవేని అంజి యాదవ్ పలువురు అభిమానులకు హెల్త్ ఇన్సూరెన్స్ చేయించారు. ప్రతి సంవత్సరం అల్లు అర్జున్ బర్త్ డే సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, అందులో భాగంగానే ఈ సంవత్సరం అభిమానుల కోసం హెల్త్ ఇన్సూరెన్స్ చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అభిమానులు బండారి రంజిత్, క్రాంతి, శ్రీకాంత్, శ్రీధర్, రాజేశ్, తరుణ్, సాగర్, అక్షిత, అపూర్వ, రఘు, శ్రావణ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

పొడితల సతీశ్‌కుమార్

చిగురుమామిడి, ఏప్రిల్ 9: శ్రీ క్రోదినామ సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని బీఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పొడితల సతీశ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో అన్నారని, రాష్ట్రంలో సాగు, తాగు నీటికి కొదవ లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో సాగునీరు లేక పంటలు ఎండిపోయి అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

విరాళం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

విరాళం అందజేత

రామడుగు, (చొప్పదండి), ఏప్రిల్ 9: రామడుగు మండలం కొక్కెరకుంట గ్రామంలో రేణుకా ఎల్లమ్మ పట్నాల (లంద) కోసం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ రూ. 6 వేలు అంజేశారు. విరాళం అందజేసిన మాజీ ఎమ్మెల్యేకు గౌడ కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

CHANGE OF NAME

★I, SIRIPURAPU PRASAD, R/o. 1-132, Gopalraopet, Ramadugu, Karimnagar, TS, Have changed my name as SIRIPURAM PRASAD, S/o. SATHYANARAYANA
NT-328448

★I, KANKANALA PRABHAKAR, R/o. 5-53/1, Ghanmukla, Veenavanka, karimnagar, TS, Have changed my name as KANKANALA PRABHAKAR REDDY, S/o. KANKANALA MALLA REDDY
NT-328448

★I, KANKANALA MALLAIAH, R/o. 1-84, Ellandhakunta, Karimnagar, TS. changed my name as KANKANALA MALLA REDDY, S/o. RAJAPAPAIAH
NT-328448

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైనుకు 50/- మాత్రమే
3+1 ఫ్రీ ఆఫర్
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పీఆర్టీయూ తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 9: నగరంలోని సంఘ కార్యాలయంలో మంగళవారం పీఆర్టీయూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. సంఘం పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ ఎగురవేశారు. ఇక్కడ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పాతూరి రాజి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతి రెడ్డి, నాయకులు చొల్లేటి శ్రీనివాస్, పులిపాక కిషన్, మ్యాడారం హరికృష్ణ, నరుకుల్ల శ్రీధర్, రామకృష్ణ, అనిల్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విచారణ

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 9: ఎల్ఎండీ కాంప్లెక్స్ పరిధిలోని పలువురు ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులో అక్రమాలు జరిగాయని ఉపాధ్యాయులు జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేయగా, విచారణ కమిటీ ఏర్పాటు చేసి, బుధవారం నుంచి విచారణ చేయనున్నారు. ఈ మేరకు జిల్లా అధికారులు ఉత్తర్వులు విడుదల చేశారు. సుమారు రెండేళ్లుగా మెడికల్, తదితర సెలవుల్లో వెళ్లిన ఉపాధ్యాయుల జీతాలు మంజూరు చేయకుండా, వారి నుంచి తిరిగి తీసుకున్న డబ్బులు ట్రెజరీకి చెల్లించకుండా, దాదాపు రూ. 10 లక్షలు ఓ ప్రధానోపాధ్యాయుడు సొంతానికి వాడుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ ఈవో సుధాకర్, అర్చకులు

ఇల్లందకుంట, ఏప్రిల్ 9: మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఈనెల 15 నుంచి నిర్వహించే బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌తో పాటు ప్రచార రథాలను మంగళవారం ఆలయ ఈవో కందుల సుధాకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో అర్చకులు శేషం రామాచార్యులు, వంశీ ధరాచార్యులు, నవీన్‌శర్మ, ఆలయ సిబ్బంది మోహన్, రాజన్న, మల్లారెడ్డి, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

ఎరువు తయారీ విధానాన్ని పరిశీలిస్తున్న విద్యార్థులు

శంకరపట్నం, ఏప్రిల్ 9: మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ డెయిరీ, డీర్ పార్క్, కరీంనగర్, రామడుగు కాళేశ్వరం పంప్ హౌస్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆయా ప్రదేశాల విశేషాలను, ప్రాముఖ్యతను, కేవీకే ఆవిష్కరణలను విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు చంద్రరాజేశ్వర్‌రావు

తెలంగాణచౌక్, ఏప్రిల్ 9: పోరాట యోధుడు చంద్ర రాజేశ్వర్‌రావు అని సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని సీపీఐ కార్యాలయం (బద్ధం ఎల్లారెడ్డి భవనం)లో మంగళవారం చంద్ర రాజేశ్వర్ రావు వర్ధంతి నిర్వహించారు. రాజేశ్వర్‌రావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, బోనగిరి మహేందర్, మారుతి, గణేశ్ పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, తదితరులు

కరపత్రం ఆవిష్కరణ

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 9: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం అంబేద్కర్ జయంత్యుత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జయంత్యుత్సవ కమిటీ చైర్మన్ ఎండీ ఖాళీద్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల సమ్మయ్య, జ్యోతిబా పూలే జయంతి కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, నాయకులు చందుపట్ల జనార్దన్, సొల్లు బాబు, వేల్పుల రత్నం, ఎర్ర రాజ్‌కుమార్, జమదగ్ని, విష్ణుదాస్ గోపాల్‌రావు, తులసి లక్ష్మణ మూర్తి, డాక్టర్ తడికమళ్ల శేఖర్, మంద భిక్షపతి, మోరె సతీష్, నర్సింగం, మాడుగుల ఓదెలు, తిప్పారపు భవన చంద్ర, తునికి వసంత్, కరిమ, దాట్ల ప్రభాకర్, కోడూరి సమ్మయ్య, ఎర్ర శ్రీనివాస్, తునికి వసంత్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ లేని రుణాల కోసం అతివల ఎదురుచూపు

సమావేశమైన మహిళా సంఘం సభ్యులు (ఫైల్)

కలెక్టరేట్, ఏప్రిల్ 9: స్వయం సహాయక సంఘాలకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలు కోసం ఎస్‌హెచ్‌జీ సభ్యులు ఎదురుచూస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికలు ముగియగానే మహిళా సంఘాల రుణమాఫీ హామీపై నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా, అత్యవసర పథకాల అమలుపై మాత్రమే కసరత్తు చేస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో, తమకిచ్చిన హామీ అమలయ్యేదెన్నడో.. మా నిరీక్షణకు తెరపడేదెన్నడోననే నిర్వేదం మహిళా సంఘాల సభ్యుల నుంచి వ్యక్తమవుతున్నది. వడ్డీ వ్యాపారుల దోపిడీ నుంచి మహిళలను రక్షించి, చిన్న, సన్నకారు మహిళలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు గత ప్రభుత్వం మహిళలకు వడ్డీలేని రుణం ప్రవేశపెట్టింది. బ్యాంకు నుంచి పొందిన రుణాలను వాయిదాల పద్ధతిలో క్రమం తప్పకుండా తిరిగి చెల్లించిన సంఘాలకు ఈ ప్రోత్సాహకాన్ని అందిస్తోంది. వడ్డీతో సహా ముందుగా చెల్లించిన సంఘాలకు వారు చెల్లించిన వడ్డీ మొత్తం తిరిగి వారి ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తుంది. ఉమ్మడి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వడ్డీ గతేడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున బీఆర్ఎస్ ప్రభుత్వం కొంతమేర చెల్లించింది. మిగిలిన మొత్తం చెల్లించే క్రమంలోనే శాసన సభ ఎన్నికల షెడ్యూల్ రావడం, ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారింది. దాదాపు రూ.293 కోట్ల మొత్తాన్ని తాము అధికారంలోకి వచ్చిన అనంతరం బకాయిల చెల్లింపు ఫైల్ పైనే మొదటి సంతకం చేస్తామంటూ ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టారు. ఈమొత్తంలో కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో ఒక్కో జిల్లా నుంచి రూ.65కోట్ల పైచిలుకు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో రూ.69కోట్ల పైచిలుకు, జగిత్యాల జిల్లాలో అత్యధికంగా రూ.92 కోట్ల పైచిలుకు వడ్డీ మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. అయితే, అధికారం చేపట్టి నాలుగు నెలలు పూర్తయినా ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తడం లేదు. దీంతో, సంఘాల్లోని మహిళలు మండిపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 50వేల స్వశక్తి సంఘాల్లో 5.60లక్షల మంది మహిళలు సభ్యులుగా కొనసాగుతున్నారు. ప్రతి ఏటా సంఘాల్లో వీరు చేస్తున్న పొదుపు ఆధారంగా ఆయా సంఘాల్లోని మహిళలకు రూ.10 లక్షల వరకు బ్యాంకుల ద్వారా లింకేజీ రుణాలు మంజూరు చేస్తున్నారు. ఈమొత్తాన్ని వాయిదాల పద్ధతిలో నెలనెలా కొద్ది తేడాతో కిస్తీల రూపంలో చెల్లిస్తున్నా, బ్యాంకర్లు ఒత్తిడి తెస్తూనే ఉన్నారు. దీంతో, సంఘాల్లోని సభ్యులు అసహనానికి గురవుతున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎన్నికల సంఘం అనుమతి తీసుకుని ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులను వివరణ కోరగా పార్లమెంటు ఎన్నికల కోడ్ ఉన్నందున ఆర్థిక శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చే అవకాశాలు లేవని స్పష్టం చేస్తున్నారు.

అన్నదాన సత్రానికి విరాళం

మల్యాల, ఏప్రిల్ 9 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలోని నిత్యాన్నదాన నిధికి హైదరాబాద్‌కు చెందిన కాచెట్టి మనోహర్ రూ.లక్ష విరాళాన్ని అందజేసినట్లు ఆలయ ఏఈవో వైరాగ్యం అంజయ్య మంగళవారం తెలిపారు. అన్నదాన సత్రం ఇన్‌చార్జి రాజేందర్‌రెడ్డికి దాత నగదును అందజేయగా, రసీదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ సంపత్, లక్ష్మీరాజం, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

తెలంగాణచౌక్, ఏప్రిల్ 9: మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్

తెలంగాణచౌక్, ఏప్రిల్ 9: తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నగరానికి చెందిన ఎలిగేటి శ్రీనివాస్ నియమితుయ్యారు. ఈ మేరకు తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్‌కు, సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

విజిలెన్స్ డీజీపీ మృతికి సంతాపం

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 9: విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీపీ రాజీవ్ రతన్ మృతికి జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి మంగళవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. రాజీవ్ రతన్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించారు.

గల్లంతైన విద్యార్థి మృతదేహం లభ్యం

హుజూరాబాద్ రూరల్, ఏప్రిల్ 9: మండలంలోని కందుగుల గ్రామానికి చెందిన మాదం విజయ్ (22) అనే బీటెక్ విద్యార్థి సోమవారం వ్యవసాయ బావిలో గల్లంతైన విషయం తెలిసిందే. కాగా, మంగళవారం విజయ్ మృతదేహం వ్యవసాయ బావిలో లభ్యం కాగా పోస్టుమార్టం కోసం హుజూరాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి తండ్రి రవి ఫిర్యాదు మేరకు హుజూరాబాద్ టౌన్ సీఐ రమేశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

ధర్మపురి, ఏప్రిల్ 9 : క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. వచ్చే నెల 5న హాంకాంగ్‌లో జరిగే పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనే ధర్మపురికి చెందిన రంగు విరంచి స్వప్నికకు రూ.2.50 లక్షల ఆర్థిక సాయాన్ని మంగళవారం ప్రభుత్వ విప్ చేతుల మీదుగా అందజేశారు. ధర్మపురి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సంగనబట్ల దినేశ్, ఇందారపు కిరణ్ మిత్రబృందం ఆధ్వర్యంలో రూ.2లక్షలు అందించగా, ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ తనవంతుగా రూ.50 వేలు అందజేశారు. అనంతరం స్వప్నికను సన్మానించారు.

పురస్కార గ్రహీతకు సత్కారం

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 9: పట్టణంలోని శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ పురోహితుడు కోటగిరి ప్రవీణ్‌కుమార్‌శర్మ ఉగాది పురస్కారం అందుకున్నారు. కాగా, ఆయనను మంగళవారం హుజూరాబాద్ విశ్వబ్రాహ్మణులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో విశ్వకర్మ మనుమయ సంఘం నాయకులు మునిగంటి నాగరాజు, రావుల వేణు, కస్తూరి నరేంద్రాచారి, రావుల సత్యం, కట్ట భాస్కర్, తెలుకుంట్ల శ్రీనివాస్, కొక్కొండ దామోదర్, పొన్నోజు సుధాకర్, కోటోజు సంతోష్, నారోజు రత్నాచారి, గజ్జెల శ్రీధర్, రావుల సదానందం, ఆలేటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్‌కుమార్‌శర్మను సన్మానిస్తున్న విశ్వకర్మ సంఘం నాయకులు